## :: “శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం” ::

### :: రచన : శ్రీ త్యాగరాజ స్వామి కృతి – గానం : డా॥ కొల్లూరు వందన బృందం – 25.07.2022 ::

01. పల్లవి : ఎందరో మహానుభావులు । అందరికీ వందనములు ॥
ఎందరో మహానుభావులు । అందరికీ వందనములు ॥ ॥ ఎందరో ॥

02. అనుపల్లవి : చందురు వర్ణుని అందచందమును హృదయార ।
బృందమున జూచి బ్రహ్మానంద మనుభవించువా ।
రెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

03. చరణం : సామ గాన లోల మనసిజ లావణ్య ధన్య
మూర్ధన్యు లెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

04. చరణం : మానస వన చర వర సంచారము నిలిపి
మూర్తి బాగుగ పొడగనే వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

05. చరణం : సరగున పాదములకు స్వాంతమను ।
సరోజమును సమర్పణము సేయు ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

06. చరణం : పతిత పావనుడనే పరాత్పరుని గురించి ।
పరమార్థమగు నిజమార్గముతోను పాడుచును ।
సల్లాపముతో స్వరలయాది రాగముల తెలియు ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

07. చరణం : హరి గుణ మణి మయ సరములు గళమున ।
శోభిల్లు భక్త కోటు లిలలో తెలివితో చెలిమితో ।
కరుణ గల్గి జగమెల్లను సుధా దృష్టిచే బ్రోచు ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

08. చరణం : హొయలు మీఱ నడలు గల్గు సరసుని సదా ।
కనుల చూచుచును, పులక శరీరులయి ఆనంద ।
పయోధి నిమగ్నులయి ముదంబునను యశముగల ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

09. చరణం : పరమ భాగవత మౌని వర శశి విభాకర సనక సనందన ।
దిగీశ సుర కింపురుష కనక కశిపు సుత నారద తుంబురు ।
పవన సూను బాలచంద్ర ధర శుక సరోజ భవ భూ సుర వరులు ।
పరమ పావనులు ఘనులు శాశ్వతులు కమల భవ సుఖము
సదానుభవులు గాక ॥ ॥ ఎందరో ॥

10. చరణం :
నీ మేను నామ వైభవంబులను నీ పరాక్రమ ధైర్యముల శాంత మానసము నీవులను ।
వచన సత్యమును, రఘువర నీయెడ సద్భక్తియు జనించకను దుర్మతములను కల్ల ।
జేసినట్టి నీమది నెరింగి సంతసంబునను గుణ భజనా2నంద కీర్తనము సేయు ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

11. చరణం :
భాగవత రామాయణ గీతాది శృతి శాస్త్ర పురాణపు మర్మములను ।
శివాది షణ్మతముల గూఢములన్ ముప్పది ముక్కోటి సురాంత రంగముల ।
భావమ్ముల నెరిగి భావ రాగ లయాది సౌఖ్యముచే చిరాయువుల్ కలిగి ।
నిరవధి సుఖాత్ములై త్యాగరాజాప్తులైన వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

12. చరణం :
ప్రేమ ముప్పిరి గొను వేళ నామము తలచేవారు ।
రామ భక్తుడైన త్యాగరాజనుతుని నిజ దాసులైన ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

- - -

:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: రచన : శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారు – 25.07.2022 ::

:: గానం – డా॥ కొల్లూరు వందన బృందం, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ::

**01.** పల్లవి : శ్రీ హనుమాన్ జయ హనుమాన్ ।
జయ జయ కపివర బహుబలవాన్ ॥
॥ శ్రీ హనుమాన్ ॥

**02.** చరణం : అమిత పరాక్రమ మారుతినామా ।
అజిత మహాకృతి అతి సుఖధామా ॥
॥ శ్రీ హనుమాన్ ॥

**03.** చరణం : లక్ష్మణ జీవన కారణ వీరా ।
లంఘిత సాగర శుచిమతి ధీరా ॥
॥ శ్రీ హనుమాన్ ॥

**04.** చరణం : సుగ్రీవాంగద వందిత పాదా ।
శ్రీరామప్రభు లింగిత దేహా ॥
॥ శ్రీ హనుమాన్ ॥

**05.** చరణం : సీతాశోక వినాశన చతురా ।
సుందర శుభకర జయంకరా ॥
॥ శ్రీ హనుమాన్ ॥

**06.** చరణం : భూతప్రేత పిశాచ భయంకరా ।
భూగృహ ధన పశు హితంకరా ॥
॥ శ్రీ హనుమాన్ ॥

**07.** చరణం : గరుడ క్రోడ నృహింహ హయాస్యా ।
హరిముఖ బహుముఖ పంచముఖా ॥
॥ శ్రీ హనుమాన్ ॥

**08.** చరణం : శమయ చిరంతన దమయ పురాతన ।
సచ్చిదానందాకృతి భానా ॥
॥ శ్రీ హనుమాన్ ॥

- - -